


**అధ్యక్షులు డీటర్ ఎఫ్. ఉఖ్‌డార్ఫ్ చేత**
ప్రథమ అధ్యక్షత్వంలో రెండవ సలహాదారులు

# క్రిస్మస్‌లో క్రీస్తును వెదకుట

యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘు సభ్యులుగా మన పాత్ర తెలుసుకోవాలని కోరే వారందరికి, ఈ మూడు పదములచేత నిర్వచించబడిన ప్రారంభ స్థలమును నేను మీకు సూచించాలని ఆశిస్తున్నాను: మనం క్రీస్తును వెదకుతాము.

ఆయనను అనుసరించుటకు, ఆయనవలె మరింతగా అగుటకు, ఆయననుండి నేర్చుకోవాలని కోరతాము.

సంవత్సరమంతటా, ప్రతిరోజు ఆయనను కోరతాము. కాని సంవత్సరములో ఈ క్రిస్మస్ సమయములో—మన ప్రియ రక్షకుని పుట్టుకను వేడుక చేసుకున్నప్పుడు—మన హృదయాలు ఆయనవైపు మరింత ఎక్కువగా మొగ్గుచూపుతాయి.

క్రిస్మస్‌ను వేడుక చేసుకొనుటకు మన సిద్ధపాటులో భాగముగా, రెండు వేల సంవత్సరాల క్రితం జీవించినవారు రక్షకుని ఆగమనమును స్వాగతించుటకు ఏవిధముగా సిద్ధముగా ఉన్నారో మనం పరిగణిద్దాము.

## గొర్రెల కాపరులు

"గొర్రెల కాపరులు పొలములో ఉండి రాత్రివేళ తమ మందను కాచుకొనుచున్నారని"[1] మాత్రమే తెలుసు కాని వారి గురించి మనకు ఎక్కువగా తెలియదు. వారి జీవనాధారము కొరకు తమ జీవితకాలములో పనిచేయు కొనియాడతగిన ఆత్మల వలే గొర్రెల కాపరులు అతి సామాన్యులు కారు.

ఒకప్పుడు ఆసక్తితో క్రీస్తును వెదకలేదు, కాని ఆకాశములు తెరువబడి క్రీస్తును గూర్చి వారికి ప్రకటించబడినప్పుడు వారి హృదయాలు మార్పుచెందిన వారిని వీరు సూచింపవచ్చును.

పరలోకపు దూతల స్వరమును వినినప్పుడు, తక్షణమే ఆయనను చూడాలనే కోరికతో బెత్లెహేము వెళ్లినవారు వీరే.[2]

## జ్ఞానులు

జ్ఞానులు దేవుని కుమారుడైన మెస్సీయా యొక్క ఆగమనము గురించి అధ్యయనము చేయుచున్న విద్యావేత్తలు. వారు నేర్చుకున్నదాని వలన, ఆయన జననమును సూచించిన సూచక క్రియలను వారు గుర్తించారు. వాటిని వారు గుర్తించినప్పుడు, వారి గృహాలను వదిలి, "యూదుల రాజుగా పుట్టినవాడెక్కడ నున్నాడు?"[3] అని అడుగుచు యెరూషలేమునకు ప్రయాణమయ్యారు.

క్రీస్తు గురించి వారి జ్ఞానము కేవలము విద్యకే పరిమితము కాలేదు. ఆయన జననము గురించి సూచనలు చూసినప్పుడు వారు క్రియ చూపించారు. క్రీస్తును వెదకుటకు వారు బయలుదేరారు.

నేర్చుకొనుట, విద్యాసంబంధ అధ్యయనము ద్వారా క్రీస్తును వెదకువారిని ఆ జ్ఞానులు సూచించవచ్చును. సత్యము పట్ల వారికున్న ఆరాధ్యభావన చివరకు క్రీస్తును కనుగొని, రాజులకు రాజు, మానవాళికి రక్షకునిగా ఆయనను ఆరాధించుటకు వారిని నడిపించును.[4]

## సుమెయోను మరియు అన్న

ఆత్మద్వారా క్రీస్తును వెదకు వారిని సుమెయోను మరియు అన్న సూచించును. ఈ అద్భుతమైన ఆత్మలు మతపరముగా అంకితము చేసుకొని మరియు ఉపవాసప్రార్థనలతో, ఆరాధన, విధేయతగల జీవితాలను నడిపించుకొనుట ద్వారా దేవుని కుమారుని రాకడ దినము గురించి ఆతృతతో ఎదురుచూసారు.

విశ్వసనీయత, అణకువ, మరియు విశ్వాసము ద్వారా రక్షకుని ఆగమనముకొరకు వారు సహనముతో గమనించారు. చివరకు, యోసేపు, మరియ ఏదోఒక రోజు మానవాళి పాపములను తనపైకి తీసుకొనబోవు బిడ్డను వారికి ఇచ్చినప్పుడు వారి విశ్వాస్యత ప్రతిఫలమివ్వబడినది.[5]

## నీఫైయులు మరియు లేమనీయుల మధ్య విశ్వాసులు

క్రొత్త ప్రపంచములో విశ్వాసులు ఏవిధంగా రక్షకుని పుట్టుక యొక్క సూచనల గురించి కనిపెట్టారో మనస్సుకు హత్తుకునే కథ మోర్మన్ గ్రంథములో కనుగొనబడును.

క్రీస్తునందు విశ్వాసము కలవారు హేళన చెయ్యబడి, హింసించబడ్డారని మీరు జ్ఞాపకము చేసుకుంటారు. ఆ కాలములో లోకజ్ఞానము మరియు అనుభవముగల వారు విశ్వాసులను తెలివితక్కువ మూఢనమ్మకాలను కలిగి ఉన్నారని నిందించారు. వాస్తవానికి, అవిశ్వాసులు హేళన ఎంత గట్టిగా చేసారంటే వారు దేశమంతటా "గొప్ప అలజడి" సృష్టించారు (3 నీఫై 1:7). రక్షకుడు జన్మించునని నమ్మినవారిని వారు అపహేళన చేసారు.

వారి కోపము, ఉగ్రత ఎంత ఎక్కువైయిందంటే, వారు రక్షకుని నమ్మిన వారిని శాశ్వతముగా అణచివెయ్యాలన్న ఆలోచనతో నింపబడ్డారు. మోర్మన్ గ్రంథము ఆ నాటకీయమైన నిర్ణయాన్ని నమోదుచేసెను. [6]

ఆ కాలములో జీవించిన విశ్వాసులు ఇతరులు నవ్వి, హేళనచేసి, నిందించినప్పటికి, క్రీస్తును వెదకువారిని సూచించును. ఇతరులు వారిని మొరటువారు, లోకజ్ఞానములేనివారు లేదా అమాయకులని తప్పుగా చెప్పుటకు ప్రయత్నించినప్పటికి వారు క్రీస్తును వెదికారు.

కాని ఇతరుల తిరస్కారము నిజమైన విశ్వాసులు క్రీస్తును వెదకుటకు నిరుత్సాహపరచలేదు.

## మనం క్రీస్తును వెదకుతాము

సంవత్సరమంతా, బహుశా ప్రత్యేకంగా ఈ క్రిస్మస్ సమయములో, "క్రీస్తును నేనేవిధంగా వెదకుచున్నాను?" అన్న ప్రశ్నను ఒకసారి అడుగుట మనకు ప్రయోజనమును చేకూర్చును.

గొప్ప దావీదు మహారాజు తన జీవితములో కష్టకాలములో ఇలా వ్రాసెను, "ఓ దేవా, నా దేవుడవు నీవే, వేకువనే నిన్ను వెదకుదును."[7]

బహుశా దేవుని వెదకు ఈ వైఖరి దావీదు దేవుని యిష్టానుసారుడైన మనుష్యుడని వివరించుటకు గల కారణాలలో ఒకటి కావచ్చును.[8]

ఈ క్రిస్మస్ సమయములో మరియు సంత్సరమంతటా, మన హృదయాలు, ఆత్మలతో మన ప్రియమైన రక్షకుడు, సమాధానకర్త, ఇశ్రాయేలు పరిశుద్ధుని మనము వెదకుదాము గాక. ఈ కోరిక వలన, యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘు సభ్యులుగా మన పాత్రను పూర్తిగా నిర్వచించడమే కాకుండా, క్రీస్తు శిష్యులుగా మనమెవరమో మరింతగా వివరించును.

**వివరణలు**

1.లూకా 2:8
2. లూకా 2:8 చూడండి.
3. మత్తయి 2:1-2 చూడండి.
4. మత్తయి 2:11 చూడండి.
5. లూకా 2:22-38 చూడండి.
6. 3 నీఫై 1 చూడండి.
7. కీర్తనలు 63:1
8. అపొస్తులుల కార్యములు 13:22 చూడండి

---

**ఈ సందేశము నుండి బోధన**

అధ్యక్షులు ఉఖ్‌డార్ఫ్ సలహా ప్రకారము మనమేవిధంగా క్రీస్తును శ్రేష్టముగా వెదకగలము? మీరు బోధించేవారు "క్రీస్తును నేనేవిధంగా వెదకుచున్నాను?" అని తమను తాము ప్రశ్నించుకొనుటను మీరు ప్రోత్సహించవచ్చును. వారి అనుదిన కుటుంబ లేఖన పఠన సమయములో వారిలో ప్రతి ఒక్కరు ఏవిధంగా క్రీస్తును వెదకుచున్నారో మీతో పంచుకోమని వారిని ఆహ్వానించుటకు పరిగణించండి. Mormon.org క్రిస్మస్ వీడియోను మీరు బోధించేవారితో వీక్షించవచ్చును మరియు క్రీస్తును ఆయన బోధనలు అనుసరించుట ద్వారా వెదకుటకు గల వార్షిక అవకాశములో పాల్గొనుటకు వారిని ఆహ్వానించవచ్చును.

## పిల్లలు

## యేసు కొరకు కనిపెట్టుట

యేసు క్రీస్తు జననము కొరకు అనేకమంది కనిపెట్టి, ఎదురుచూసారు. మరల వచ్చుటకు ఆయన కొరకు ఇప్పుడు మనము కనిపెట్టి, ఎదురుచూస్తున్నాము. యేసు క్రీస్తు గురించి నేర్చుకొని, ఆయనను అనుసరించుట ద్వారా మనం సిద్ధపడగలము. మీరేవిధంగా యేసును అనుసరిస్తారు? ఒక నక్షత్రాన్ని గీసి, దానిలో మీ ఉపాయాలను వ్రాయండి.

© 2017 Intellectual Reserve, Inc. చేత. అన్ని హక్కులు కలిగియున్నది. అ.సం.రాలో ముద్రించబడినది. అనువాద ఆమోదము:6/16 *First Presidency Message, December 2017* యొక్క అనువాదము. Telugu 97932 421

# ఒకరి భారాలు మరొకరు భరించుటకు సమ్మతి కలిగియుండుట

విశ్వాసము కుటుంబము ఉపశమనము

*ప్రార్థనా పూర్వకముగా ఈ పాఠ్యాంశమును అధ్యయనము చేసి, ఏది పంచుకోవాలో తెలుసుకొనుటకు ప్రేరేపణ కొరకు వెదకండి.  ఉపశమన సమాజము యొక్క ఉద్దేశమును అర్థము చేసుకొనుట దేవుని కుమార్తెలను నిత్యజీవపు దీవెనలకు ఏవిధంగా  సిద్ధపరుస్తుంది?*

"మన శ్రద్ధ, మన ప్రోత్సాహము, మన సహకారము, మన ఓదార్పు, మన దయ కావలసినవారిచే మనం చుట్టిముట్టబడి యున్నాము," అని అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్ చెప్పారు.  "ఆయన పిల్లలకు సేవచేసి, లేవనెత్తుటకు ఆదేశమును కలిగియుండి ఈ భూమిపైన మనం ప్రభువు హస్తములై యున్నాము.  ఆయన మనలో ప్రతి ఒక్కరిపైన ఆధారపడి యున్నారు."[1]

ప్రథమ అధ్యక్షత్వములో మొదటి సలహాదారులైన అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్ ఇలా చెప్పారు: "సంఘములోకి వచ్చినప్పుడు మీ హృదయములో ఒక గొప్ప మార్పు మొదలైయింది.  మీరు ఒక నిబంధన చేసారు, మరియు మీరు ఒక వాగ్దానమును పొందారు, అది మీ స్వభావమును మార్చడం మొదలుపెట్టింది. . .

". . . మీరు [ఇతరుల] భారాలను తేలికచేసి, ఓదార్పును కలిగించుటలో ప్రభువుకు సహాయపడతారని మీరు వాగ్దానము చేసారు.  మీరు పరిశుద్ధాత్మ వరమును పొందినప్పుడు ఆ భారాలను తేలిక చేయుటలో సహాయపడుటకు మీకు శక్తి ఇవ్వబడింది."[2]

"జాలితోను, నిరీక్షణతోను, దాతృత్వముతోను—రక్షకుడు చూసేవిధంగా మనం చూడటానికి సువార్త వెలుగును ఉపయోగించాలని మనం కోరతాము," అని ఉపశమన సమాజ ప్రధాన అధ్యక్షురాలైన జీన్ బి. బింగం చెప్పారు.  "ఇతరుల హృదయాలను పూర్తిగా అర్థము చేసుకొనే రోజు మనకు వస్తుంది మరియు ఇతరులకు దాతృత్వపూరిత ఆలోచనలు, మాటలు పంచినట్లే-- మనకు కరుణ ఇవ్వబడినందుకు కృతజ్ఞత కలిగియుంటాము. . .

"మనం రక్షకుని వలె మరింతగా అగుటకు ప్రయత్నిస్తున్నప్పుడు ప్రతి ఒక్కరిలో అభివృద్ధిని అంగీకరించుట మన బాధ్యత మరియు విశేషాధికారము." [3]

మనం ఒకరినొకరి భారములను భరించి మన నిబంధనలు గైకొన్నప్పుడు, ఇతరులను స్వస్థపరచుటకు యేసు క్రీస్తుకు మనం మార్గాన్ని తెరుస్తాము.  పన్నెండు మంది అపొస్తలుల కోరమునకు చెందిన ఎల్డర్ జెఫ్రీ ఆర్. హాలాండ్ ఇలా బోధించారు: "సిలువ మరియు ప్రాయశ్చిత్తము యొక్క అగోచరమైన వెలను పరిగణించినప్పుడు, ఆయన ఇప్పుడు మనల్ని నిర్లక్ష్యము చేయరని నేను మీకు వాగ్దానము చేస్తున్నాను.

ఆత్మవిషయమై దీనులైన వారికి, ఆయన "నా యొద్దకు రండి," అని చెప్పినప్పుడు, సమస్యకు పరిష్కారము మరియు అభివృద్ధి మార్గము ఆయనకు తెలుసని ఆయన భావము.  అది ఆయనకు తెలుసు ఎందుకంటే ఆయన ఆ మార్గములో నడిచారు.  ఆయనకు మార్గము తెలుసు ఎందుకంటే ఆయనే మార్గము." [4]

### *అదనపు లేఖనాలు*

మత్తయి 25:40; గలతీయులకు 6:2; మోషైయా 2:17; 18:8-9

### వివరణలు

1. థామస్ ఎస్. మాన్సన్, "Serve the Lord with Love," Liahona ఫిబ్ర. 2014, 4
2. హెన్రీ బి. ఐరింగ్, "The Comforter," Liahona, మే 2015, 18.
3. జీన్ బి. బింగమ్, "I Will Bring the Light of the Gospel into My Home," Liahona, నవం. 2016, 6, 8.
4. జెఫ్రీ ఆర్. హాలాండ్, "Broken Things to Mend," Liahona, మే 2006, 71.

***దీనిని పరిగణించండి***
ఇతరులు భారాలను భరించుటలో సహాయపడుట మరియు మన నిబంధనలు గైకొనుటకు ఏ విధంగా అవసరతలో ఉన్నవారికి క్రీస్తుకు మార్గాన్ని తెరుస్తుంది?

© 2017 Intellectual Reserve, Inc చేత  అన్ని హక్కులు కలిగియున్నది.  అ.సం.రాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము:6/16.   అనువాద ఆమోదము:6/16.
Visiting Teaching Message, December 2017 యొక్క అనువాదము.  Telugu. 97932 421